ఇంటింటా జ్వర సర్వేలు నిర్వహించాలి

- డాక్టర్లు అందుబాటులో ఉండాలి
- గ్రామాలు, హాస్టళ్లలో శిబిరాలు ఏర్పాటు చేయాలి
- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

ఓపీని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

గీసుగొండ, ఆగస్టు 14 : వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటా జ్వర సర్వేలు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ రికార్డులతోపాటు ఓపీని పరిశీలించారు. పీహెచ్‌సీకి వచ్చే వారందరికీ విధిగా జ్వర పరీక్షలు చేయాలని ఆదేశించారు. అత్యవసర కేసులను ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేయాలని సూచించారు. కేసుల నమోదు సంఖ్యను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపాలని వైద్యులను ఆదేశించారు. వైద్యసిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. మండలంలోని గ్రామాలు, హాస్టళ్లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజలు, విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన సూచనలు చేయాలన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఆర్ఐ సాంబయ్య, వైద్యాధికారులు దేవేందర్, రేవతి, సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి

కాశీబుగ్గ: ఉద్యోగులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొన్నాలని అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి సూచించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కాశీబుగ్గ ఓసిటీ స్టేడియంలో ఉద్యోగులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతోనే మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సత్యవాణి, కోచ్‌లు సుమన్, లింగమూర్తి, కుమారస్వామి, సిబ్బంది మౌనిక, రాజేందర్, అహ్మద్ పాల్గొన్నారు.

నర్సంపేట : 75 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

75 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

నర్సంపేట/గిర్మాజీపేట/ఖిలావరంగల్, ఆగస్టు 14: నర్సంపేట పట్టణంలో బుధవారం 75అడుగుల జాతీయ జెండాను 300మంది విద్యార్థులు ప్రదర్శించారు. నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వరంగల్ రోడ్డు వరకు తిరంగా ర్యాలీ కొనసాగింది. మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, బీజేపీ జిల్లా నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, కంభంపాటి పుల్లారావు, వడ్డెపల్లి నర్సింహారాములు, రేసు శ్రీనివాస్, కట్ల రాంచంద్రారెడ్డి, బానోత్ వీరన్న పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా వరంగల్ పిన్నవారివీధిలోని ప్రతి షాప్, ఇంటికి వెళ్లి జాతీయ జెండాలను అందజేశారు. హర్‌ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ఖిలావరంగల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. బీజేపీ 37, 38 డివిజన్ల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కోటలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

కోటలో ఎన్‌సీసీ క్యాడెట్ల సందడి

ఖిలావరంగల్: హర్ ఘర్ తిరంగాలో భాగంగా కోటలో ఎన్‌సీసీ క్యాడెట్లు సందడి చేశారు. ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రవీంద్రకుమార్, రవి ఆధ్వర్యంలో విద్యార్థినులు జాతీయ పతాకాలతో చారిత్రక కట్టడాల మధ్య ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ జాతీయ జెండాను ఎగుర వేయాలని నినదించారు. నాయబ్ సుబేదార్ సత్యనారాయణ, హవల్దార్ ధర్మారావు, సుధీర్ పండిత్, జీసీఐ గాయంత్రి, ఏఎన్‌వో స్వప్న పాల్గొన్నారు.

మొక్కల రక్షణ బాధ్యత కార్యదర్శులదే..

గీసుగొండ, ఆగస్టు 14: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో నాటిన మొక్కలతోపాటు గత ఏడాది హరితహారంలో నాటిన మొక్కల రక్షణ బాధ్యత కార్యదర్శులదేనని ఇన్‌చార్జి ఎంపీడీవో కమలాకర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులతో ఆయన సమీక్షించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలను అత్యధికంగా నాటి పెంచాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

CHANGE OF NAME
★ I, JEREEPOTHULA SATHISH (Old Name) S/o J. MALLESH H.No. 2-7-873, Alipura, Subedari, Hanamkonda Town & Dist.-506001, T.S, Have changed my name as JERIPOTHULA SATHISH (New Name) S/o JERIPOTHULA MALLESH for all purposes.
NTW-000

WANTED
jobs Apply Now!
★Urgent Wanted Helpers for Paragon Footwear Shop in Kasibugga, Warangal. Salary: 12,000/-. Contact: 9292000003.
NT-03549

CHANGE OF NAME
I, NALLA SOMAIAH S/o NALLA RAMAIAH (Old Name) Shall henceforth be known as NALLA SOMIREDDY S/o NALLA RAMAIAH (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

CHANGE OF NAME
I, NALLA NARESH S/o NALLA NAGAIAH (Old Name) Shall henceforth be known as NALLA NARESH REDDY S/o NALLA NAGIREDDY (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి
- మెరుగైన వైద్య సేవలు అందించాలి..
- కలెక్టర్ సత్య శారద

వైద్యులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, ఆగస్టు 14: వైద్యులు, అధికారులు విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్య శారద హెచ్చరించారు. మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల హాజరు రిజిస్టర్, ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. డాక్టర్లు ప్రతి రోజూ విధిగా దవాఖానలో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని, ఎవరైనా ఇష్టానుసారంగా విధులకు రాకుండా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, గర్భిణులు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. రాత్రి, పగలు తేడా లేకుండా గర్భిణులు, పేదలు దవాఖానకు వస్తే సేవలందించేందుకు వైద్యులు నిత్యం ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌సాగర్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.


చౌటపెల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

పర్వతగిరి/రాయపర్తి, ఆగస్టు 14: చింతనెక్కొండలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్ తల్లి సరోజన ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. చౌటపెల్లిలో మట్టపెల్లి సావిత్రమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుమారుడు యాదగిరిరావును పరామర్శించారు. ఎర్రబెల్లి వెంట పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్ ఉన్నారు. అనంతరం రాయపర్తి మండలం దుబ్బతండా మాజీ సర్పంచ్ దేదావత్ కమలమ్మ భర్త, బీఆర్ఎస్ నాయకుడు వెంకన్న హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా ఎర్రబెల్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

పోలీసు వెల్ఫేర్ స్టోర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రారంభించిన సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, ఆస్టు 14 : హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం సీపీ అంబర్ కిశోర్ ఝా పోలీసు వెల్ఫేర్ కన్యూమర్ స్టోర్‌ను ప్రారంభించి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. పోలీసు సిబ్బందికి నాణ్యమైన నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు అందించేందుకు స్టోర్ ఏర్పాటు చేశామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్, ఏసీపీలు అనంతయ్య, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్

గీత కార్మికులు భద్రతా కిట్లను వినియోగించాలి

ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్

నర్సంపేటరూరల్, ఆగస్టు 14: గీత కార్మికులు భద్రతా కిట్లను విధిగా వినియోగించాలని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శంకరయ్య సూచించారు. బుధవారం నర్సంపేట పట్టణం సర్వాపురం, ద్వారకపేట గౌడ కమ్యూనిటీ హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, వరంగల్, నర్సంపేట ఎక్సైజ్‌శాఖల ఆధ్వర్యంలో 33మంది గీత కార్మికులకు భద్రతా కిట్లు, కాటమయ్య రక్షాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. రక్షణ కవచాలను ప్రభుత్వం దశల వారీగా పంపిణీ చేస్తుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేశ్‌రెడ్డి, ట్రైనర్లు తాళ్లపల్లి నర్సయ్య, విష్ణు, రాకేశ్, గౌడ సంఘం నాయకుడు శీలం వీరన్న పాల్గొన్నారు.

మక్కలు @ రూ. 2805

కాశీబుగ్గ, ఆగస్టు 14: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం మక్కలకు రికార్డు స్థాయిలో ధర పలికింది. గూడూరు మండలం కమలాపురం గ్రామానికి చెందిన మాడిశెట్టి రమేశ్ 9.5 క్వింటాళ్ల మక్కలను తీసుకురాగా, దుర్గ ట్రేడర్స్ అడ్డి ద్వారా వెంకటరమణ ఎంటర్‌ప్రైజెస్ ఖరీదు వ్యాపారి రూ.2805 ధర చొప్పున కొనుగోలు చేశారు.

గొలుసు దొంగ అరెస్టు.. రిమాండ్

ఖిలావరంగల్, ఆగస్టు 14: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తిని పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిల్స్‌కాలనీ సీఐ పీ మల్లయ్య కథనం ప్రకారం..మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినికి చెందిన ఉబైద్ ఉల్లాఖాన్(26) సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనం మొదలు పెట్టాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చల్లగరిగె గ్రామానికి చెందిన రైతు భూపాల్ జువాలజీ పరీక్షల కోసం ఈ నెల 12న వరంగల్ పెరికవాడలోని తన స్నేహితుడైన కార్తిక్ ఇంటికి వచ్చాడు. రాత్రి 10.30గంటల సమయంలో ఇంటి ముందు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుండగా భూపాల్ మెడలోని బంగారు గొలుసును ఉల్లాఖాన్ అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గొలుసును అమ్మేందుకు బైక్‌పై వెళ్తున్న అతడిని పట్టుకున్నారు. అనంతరం ఉల్లాఖాన్ నుంచి రూ.35వేల విలువైన ఆరు గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మల్లయ్య వెల్లడించారు.

ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ గైడ్‌లైన్స్‌లో మార్పులు

గిర్మాజీపేట, ఆగస్టు 14: విద్యార్థుల్లో నైపుణ్యాలు, లర్నింగ్ అవుట్ కమ్స్ అభివృద్ధి పర్చేందుకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్), లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(ఎల్ఐపీ) గైడ్‌లైన్స్‌లో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసినట్లు డీఈవో డీ వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. మారిన గైడ్‌లైన్స్ ప్రకారం ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ఏడాదికి మూడుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బేస్‌లైన్ పరీక్ష ఆగస్టులో, మిడ్‌లైన్ పరీక్ష డిసెంబర్‌లో, ఎండ్ లైన్ పరీక్ష మార్చిలో నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ఎల్ఐపీలో ఉపాధ్యాయుడు విధిగా లెస్సన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, బోధన సోపానాలను అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించాలని డీఈవో కోరారు.

పనుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

సామాజిక తనిఖీ చేస్తున్న తహసీల్దార్

వర్ధన్నపేట, ఆగస్టు 14: ఉపాధిహామీ పథకంలో చేపట్టబోయే పనులను గ్రామస్థాయిలోనే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఎంపిక చేయాలని తహసీల్దార్ విజయ్‌సాగర్ సూచించారు. ఇల్లంద జీపీ ఆవరణలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి వివరాలను సభలో వివరించారు. అలాగే, కూలీలు చేసిన పని దినాలు, జరిగిన పని వివరాలను ఈజీఎస్ అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు. ప్రజల అవసరాలను గుర్తించి, వేసవిలో ఈజీఎస్ ద్వారా పనులు చేస్తే రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే, కూలీలకు చెల్లించే డబ్బులు, చేపట్టిన పనుల విషయంలో కూడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఆయన ఈజీఎస్ అధికారులు, సిబ్బందికి సూచించారు.

పేదల భూములను క్రమబద్ధీకరించాలి

ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్

మాట్లాడుతున్న ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేశ్

వరంగల్‌చౌరస్తా, ఆగస్టు 14: గుడిసెలు వేసుకొని పేదలు ఉంటున్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి పట్టాలు మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఓంకార్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన నగర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని వేల కుటుంబాలు నివాసముంటున్నారని తెలిపారు. అర్హత లేని వారి ఆధీనంలో ఉన్న భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని, లబ్ధిదారులను గుర్తించి భూములను క్రమబద్ధీకరించాలన్నారు. ఎన్నికల సమయంలో నగర సమగ్రాభివృద్ధికి సరికొత్త మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, ప్రత్యేక నిధులు సమకూర్చుతామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు తగన చర్యలు చేపట్టి మాట నిలుపుకోవాలన్నారు. నగర కార్యదర్శి జగదీశ్వర్ మాట్లాడుతూ నగర సమస్యలపై డివిజన్ల వారీగా పర్యటించి ఈ నెల 20న స్థానిక అధికారులు, 22న మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాజేందర్, ప్రతాప్, నగేశ్, ప్రభాకర్, మల్లికార్జున్, నర్సయ్య, రవి పాల్గొన్నారు.

లాటరీ ద్వారా ఇండ్ల స్థలాల కేటాయింపు

లాటరీ తీస్తున్న కొండా మురళీధర్‌రావు

కరీమాబాద్, ఆగస్టు 14: ఉర్సులోని తాళ్ల మండువాలో బుధవారం గౌడ కులస్తులకు లాటరీ ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు హాజరై లాటరీ తీశారు. గౌడ కులస్తులకు కేటాయించిన స్థలాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం గ్రూప్-1 చైర్మన్ మండా వెంకన్న గౌడ్, మాజీ కార్పొరేటర్లు బత్తిని వసుంధర, నాగపురి శోభ, నాగపురి వెంకటేశ్వర్లు, గీత పారిశ్రామిక సహకార సంఘం గ్రూప్-1 చైర్మన్ మండా వెంకన్న గౌడ్, గౌడ సంఘం నాయకులు బత్తిని హరిప్రసాద్, బత్తిని అఖిల్, బత్తిని రాజు, నాగపురి భిక్షపతి, నాగపురి బలరాం, గొడిశాల వెంకన్న, నాగపురి రాజు, మడూరి సుధాకర్, బత్తిని శ్యామ్, బత్తిని రమేశ్, గట్టు రమేశ్ పాల్గొన్నారు.

ఊరూరా బోనాల సందడి

నర్సంపేట రూరల్: బోనాలతో వస్తున్న ముత్తోజిపేట గ్రామస్తులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా బుధవారం బోనాల సందడి నెలకొంది. వర్ధన్నపేట పట్టణంతోపాటు ఇల్లంద, కొత్తపల్లి, కట్రాలలో బోనాల పండుగను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కరీమాబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని పలు చోట్ల కుమ్మర కులస్తులు తొలిబోనం చేశారు. మహిళలు బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. నల్లబెల్లి మండలంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల పండుగ జరిగింది. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ, రాగంపేట, ధర్మారావుపేటలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించి పిల్లాజెల్ల, పాడిపంటలు చల్లంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. దుగ్గొండి మండలంలో పలు గ్రామాల్లో పోచమ్మకి మొక్కులు చెల్లించుకున్నారు. రాయపర్తి మండలంలోని కొండూరులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన ముదిరాజ్‌లు, గంగపుత్రులు తమ కుల దైవమైన పెద్దమ్మతల్లికి బోనాల పండుగ నిర్వహించారు. సంగెం మండలవ్యాప్తంగా పోచమ్మ బోనాల పండుగ జరుపుకున్నారు.

మార్కెట్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

ఈ-నామ్‌కు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్న ఉదయ్‌కుమార్

కాశీబుగ్గ, ఆగస్టు 14: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మార్కెటింగ్ శాఖ కమిషనర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పల్లి, పసుపు యార్డును పరిశీలించి రైతులు, కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ-నామ్ ద్వారా జరిగే క్రయవిక్రయాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అనంతరం మిర్చి యార్డును సందర్శించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ప్రధాన కార్యదర్శి వేదప్రకాశ్, కోశాధికారి అల్లె సంపత్, కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరారావు మార్కెట్‌లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్‌లో ముఖ్యంగా పారిశుధ్య పనులు అసంతృప్తిగా ఉంటున్నాయని, క్లీనింగ్ మిషన్ల ద్వారా నిత్యం శుభ్రం చేయించాలని కోరారు. అలాగే, అన్ని యార్డుల్లో ఉన్న సీసీ కెమెరాలు సరిగా పనిచేయడం లేదన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించబోం

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పారిశుధ్య నిర్వహణపై సమీక్షిస్తున్న అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఆగస్టు 14 : పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లో పారిశుధ్య నిర్వహణ తీరుపై ప్రజారోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పారిశుధ్య సంబంధిత అంశాలపై క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చెప్పే సమాధానాలు పొంతన లేకుండా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో నిర్లక్ష్యం వహిస్తే షోకాజు నోటీలసులతో సరిపెట్టానని, అదే పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో చెత్త తరలింపు వాహనాల కదలికలపై అవగాహన ఉండాలన్నారు. జీపీఎస్ నిర్ధారణ జరిగిన తర్వాతే వేతనాలు చెల్లించాలన్నారు. చెత్త తరలింపు సమయంలో వాహనాలపై కవర్లు కప్పకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని రోడ్లు అన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తమకు కేటాయించిన డివిజన్లలో పక్కా ప్రణాళికతో పనులు చేయించాలన్నారు. రోడ్లపై చెత్త వేసే వారికి జరిమానాలు విధించాలన్నారు. సమావేశంలో సీఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

బల్దియాకు డిప్యూటేషన్‌పై 26 మంది నాలుగో తరగతి ఉద్యోగులు

వరంగల్ : ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా గ్రేటర్ కార్పొరేషన్‌లో 26 మంది అటెండర్లు, పారిశుధ్య కార్మికులు, పంప్ ఆపరేటర్లు పరకాల మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. వారంతా డిప్యూటేషన్‌పై తిరిగి బల్దియాకు వచ్చారు. బుధవారం కార్పొరేషన్‌లో జాయిన్ అయ్యారు. దీనిపై కార్మిక సంఘాల నాయకులు కమిషనర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. కార్మిక సంఘాల నాయకులు బొట్ల భిక్షపతి, ఏల్పుల ధర్మరాజు, వేల్పుల సారంగపాణి, రాజారపు భాస్కర్, మోరె రమేశ్, రఘు, మూర్తిరాజు, బొక్క ఏలియా ఉన్నారు.

'అనుమతి లేకుండా దవాఖానలు నిర్వహించొద్దు'

నల్లబెల్లి, ఆగస్టు 14: అనుమతి లేకుండా దవాఖానలను నిర్వహించడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ హెచ్చరించారు. మండలకేంద్రంలో అనుమతి లేకుండా ఆర్ఎంపీలు దవాఖానలు, మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వో ఆదేశాలతో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఫార్మాసిస్ట్ లేకుండా మెడికల్ షాపులు నిర్వహించినా, ఆర్ఎంపీలు వైద్యశాలలు ఏర్పాటు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక వైద్యాధికారి పోరిక రవీందర్ నాయక్ వైద్య బృందం పాల్గొన్నారు.

విచారణ పూర్తి

గిర్మాజీపేట, ఆగస్టు 14: స్త్రీశిశు సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న జిల్లా బాలరక్షా భవన్ ఇన్‌చార్జి డీసీపీవో రాజు చైల్డ్‌లైన్ విభాగంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు వచ్చింది. ఈ మేరకు ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీ (ఐసీసీ) విభాగం ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ విభాగంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, సిబ్బందిని విచారించినట్లు డీడబ్ల్యూవో హైమావతి బుధవారం తెలిపారు. సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు డీడబ్ల్యూవో పేర్కొన్నారు.

వినియోగదారుల జాతీయ సదస్సుకు చక్రపాణి

కాశీబుగ్గ, ఆగస్టు 14: కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి ఈ నెల 16, 17వ తేదీల్లో గుజరాత్‌లోని అంబాజీలో జరుగనున్న జాతీయ సదస్సుకు రాష్ట్రం నుంచి హాజరు కానున్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను ఈ సదస్సులో విడుదల చేయనున్నట్లు చక్రపాణి తెలిపారు.

'త్వరగా పనులు పూర్తి చేయాలి'

చెన్నారావుపేట, ఆగస్టు 14: విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి సూచించారు. ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేసిన పనులను బుధవారం ఆమె పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నార